అధ్వానంగా మైనర్ కాలువ

- రూ.20కోట్ల నిధులు మంజూరై ఆరేళ్లు
- మరమ్మతులు ప్రారంభిస్తే క్రాప్ హాలిడే ప్రకటిస్తామంటున్న రైతులు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని సరఫరా చేసే లక్ష్మి కాలువ డీ–4పై ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామ శివారు మీదుగా నిర్మించిన మైనర్ కాలువ అధ్వానంగా మారింది. గతేడాది పలుమార్లు మూడు చోట్ల గండి పడడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కాలువ ద్వారా సుమారు 200 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందుతుంది. కానీ కాలువ పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. లక్ష్మి కాలువ ఆధునీకీకరణ కోసం 2017లో రూ.20 కోట్లు మంజూరైనప్పటికీ ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. కాలువ ద్వారా నీటి విడుదల చేపడితే గండ్లు పడే ప్రమాదం ఉంది. గత ఖరీఫ్ సీజన్‌లో కాలువకు మూడు చోట్ల గండి ఏర్పడింది. దీంతో చివరి ఆయకట్టుకు నీరందక రైతులు తీవ్రంగా నష్టపోయారు. యాసంగి సీజన్‌లో కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకునీరు అందడం కష్టంగా మారింది. దీంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

క్రాప్ హాలిడే ప్రకటిస్తాం

మైనర్ కాలువ మరమ్మతులను వెంటనే ప్రారంభిస్తే ప్రస్తుత యాసంగి సీజన్‌లో పంటలను సాగు చేసేది లేదని మండలంలోని నాగంపేట్ గ్రామస్తులు తీర్మానం చేశారు. ప్రతి సంవత్సరం యాసంగి సీజన్ ముగిసిన తరువాత మే నుంచి జూలై మధ్యలో పనులు చేపట్టడంతో సరైన సమయం లభించడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో రైతులే యాసంగిలో కూడా పంటలను సాగు చేయబోమని, పనులను వెంటనే ప్రారంభించాలని తీర్మానం చేసి ఇచ్చారు. కానీ పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యేలా కనిపించడం లేదు. కాలువకు ఇరు వైపులా పసుపు, జొన్న పంటలు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి కాలువ మరమ్మతులపై వెంటనే ప్రకటన చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. పంటలు సాగుచేయబోమని తీర్మానం చేసినప్పటికీ మరమ్మతులు చేపట్టకుంటే పంటలు వేయకుండా నష్టపోతామని రైతులు అంటున్నారు. పంటలు వేయాలా? వద్దా? అని అయోమయంలో ఉన్నారు.


గతేడాది కాలువకు పడిన గండి


దెబ్బతిన్న మైనర్ కాలువ

మరమ్మతులు చేపట్టాలి



కాలువకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. వర్షాకాలం పంటల సమయంలో ఎప్పుడూ గండ్లు ఏర్పడడం కారణంగా పంటలకు నీరు అందకుండా పోయింది. అధికారులు మరమ్మతులు వెంటనే చేస్తామని ప్రకటిస్తే పంటలు సాగుచేయకుండా ఉంటాం. అయితే వెంటనే అధికారులు మరమ్మతులను ప్రారంభించకుంటే నష్టపోతాం.
– శ్రీనివాస్, ఆయకట్టు రైతు

తీర్మానం చేస్తామని రైతులు తెలిపారు

కాలువ మరమ్మతులను వెంటనే ప్రారంభిస్తే క్రాప్ హాలీడే ప్రకటిస్తామని రైతులు తెలిపారు. పనులను ప్రారంభించే విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాం. త్వరలోనే పనులను ప్రారంభిస్తాం.
– లింబాద్రి, ఏఈఈ, బాల్కొండ

‘ఉపాధి’లో అవినీతికి పాల్పడితే చర్యలు

- డీఆర్డీవో చందర్‌నాయక్

బోధన్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడితే చర్యలుంటాయని డీఆర్డీవో చందర్‌నాయక్ అన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పథకం అమలు తీరును పరిశీలిస్తామని, ఏవైనా లోపాలుంటే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెంజల్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ లోలపు రజనీకిషోర్ అధ్యక్షతన గురువారం మండలస్థాయి ఈజీఎస్ 15వ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. 2023 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధిహామీ పథకం కింద రూ.3 కోట్ల 40 లక్షలు పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజావేదికలో గ్రామాల వారీగా సామాజిక తనిఖీ నివేదికలను, పనుల వివరాలు, కూలీ డబ్బుల చెల్లింపు వివరాలను తెలిపారు. పలు గ్రామాల్లో చనిపోయిన వారి పేరుపై కూలి డబ్బులు చెల్లింపులు జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. పనికి వెళ్లని కొందరికి కూలి డబ్బులు చెల్లించినట్లు తనిఖీలో వెల్లడైంది. ఎంపీడీవో శంకర్, ఈజీఎస్ ఏపీవో రమణ, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్డీవో చందర్‌నాయక్

కార్మికులకు దుస్తులు అందజేత



బాల్కొండ: బాల్కొండ మండలం జలాల్‌పూర్ వద్ద ఉన్న ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులకు కరుణ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ మహేశ్‌కుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో పేదలకు, అనాథలకు మరింత సేవ చేస్తానన్నారు. ట్రస్టు సభ్యులు వినీల్, బాలాజీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన



బోధన్‌రూరల్(బోధన్) : మండలంలోని రాజీవ్‌నగర్‌తండా హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపనను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హోమం చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణతో నవగ్రహాల ప్రతిష్ఠాపన చేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కబ్జా చేస్తే కఠిన చర్యలు



బాల్కొండ: మండల కేంద్రంలోని సాయికుంట, నాగుల కుంటలకు నీటిని అనుసంధానం చేస్తూ నిర్మించిన కాలువ కబ్జాపై గత మంగళవారం ‘సాక్షి’ దిన పత్రికలో ‘ ఇరిగేషన్ కాలువ కబ్జా’ అనే శీర్షికతో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. పొక్లెయిన్ సహాయంతో గురువారం కా లువను తవ్వించారు. కాలువను కబ్జా చేస్తే కఠిన చ ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలువను యథావిధిగా పూర్తిగా తవ్వుతామని తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

తపాలా కార్మికుల సమ్మె



నందిపేట్/ఆర్మూర్ టౌన్: ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్‌ల పిలుపు మేరకు తపాలా గ్రామీణ డాక్ సేవక్ కార్మికులు చేపట్టిన నిరవధి సమ్మె కొనసాగుతున్నది. గురువారం నందిపేట మండల కేంద్రంలోని సబ్‌పోస్టాఫీసు ఎదుట జీడీఎస్‌లు సమ్మె చేశారు. నరేశ్, నారాయణ, సాగర్, కిషన్, సాయి, రంజిత్, మహిపాల్‌రెడ్డి, గంగారాం, సాయన్న, సంజీవ్, అన్వేష్, దీపక్, భోజదాస్, మోసిన్, తబ్రేజ్ పాల్గొన్నారు. ఆర్మూర్‌లో నిర్వహించిన సమ్మెలో రాష్ట్ర నాయకులు లింబాగౌడ్, రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేశ్, రవీందర్, జగదీశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన సదస్సు



వర్ని/ఆర్మూర్ టౌన్ : వచ్చే ఏడాది జనవరి 1నాటికి 18ఏళ్ల నిండే ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు అన్నారు. గ్రామాల్లో యువతీయువకులకు అవగాహన కల్పించాలని మోస్రా డిప్యూటీ తహసీల్దార్ సాయిలు బీఎల్‌వోలకు సూచించారు. గురువారం తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు లేనివారందరూ ఓటరు లిస్టులో పేర్లు నమో దు చేసుకొని విధంగా చూడాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం ఫారం–6 ద్వారా, మార్పులు, చేర్పుల కోసం ఫారం–8, ఓటరు జాబి తా నుంచి పేరు తొలగింపునకు ఫారం–7ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆర్మూర్ ఎలక్టోరల్ రిజి స్ట్రేషన్ అధికారి రాజస్వీ ఒక ప్రకటనలో వివరించారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి గురువారం తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 8వ తేదీన ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలబాలికల సబ్ జూనియర్ హాకీ పోటీల్లో పాఠశాలకు చెందిన రిశ్వంత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి కామారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో రిశ్వంత్ పాల్గొంటాడన్నారు. అలాగే ఆర్మూర్ పట్టణంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించిన అండర్–17 బాలబాలికల హాకీ పోటీల్లో పాఠశాలకు చెందిన ప్రవీణ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 17 నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రవీణ్ పాల్గొననున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీ రాజేశ్ అభినందించారు.

ఆడపిల్లలు పుడితే సంబురాలు చేసుకోవాలి


మాట్లాడుతున్న అధికారిణి రసూల్ బీ

పెర్కిట్(ఆర్మూర్): ఆడ పిల్లలు పుడితే సంతోషంతో సంబురాలు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ఎస్‌కే రసూల్ బీ అన్నారు. ఆలూర్ మండలం దేగాంలో గురువారం జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమాన్ని నిర్వహించారు. డీడబ్ల్యూవో ఎస్‌కే రసూల్ బీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఆడ పిల్లలను రక్షించి చదువుకోనివ్వాలని సూచించారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు పీసీ పీఎన్‌డీటీ చట్టాన్ని వివరించారు. ఆర్మూర్ ప్రాజెక్టు సీడీపీవో భార్గవి, ఏసీడీపీవో జ్యోతి, డీహెచ్‌ఈడబ్ల్యూ డీఎంసీ స్వప్న, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

రుద్రూర్: బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోటగిరి ఎంపీటీసీ మనోహర్ అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పక్కాగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది రోజులు కాక ముందే బీఆర్‌ఎస్ నాయకులు రూ.2లక్షల రుణమాఫీపై ప్రశ్నించడం శోచనీయమన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షాహిద్, మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, మాజీ జెడ్పీటీసీ శివరాజ్‌దేశాయ్, నాయకులు పీర్యా నాయక్, డాక్టర్ సునీల్‌కుమార్, ఆనంద్, వహీద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం



ఎడపల్లి (బోధన్): కరాటేతో విద్యార్థినిల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సాయిలు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభించిన ఝాన్సీలక్ష్మీబాయి కరాటే శిక్షణను స్కూల్‌లో గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా హెచ్‌ఎం విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో శిక్షకుడు అశోక్ రోడే తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విన్నర్ పోచంపాడ్

బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్‌లో మాదం గణేశ్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా మెండోరా మండలం పోచంపాడ్ జట్టు నిలువగా, రన్నర్‌గా నాగంపేట్ జట్టు నిలిచింది. గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. విన్నర్ జట్టుకు ట్రోఫీతోపాటు రూ.10వేలు, రన్నర్ జట్టుకు రూ.5 వేలు అందజేశారు. మాదం మల్లేశ్, బొండ్ల రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగులు, పాదరక్షలు పంపిణీ



ఎడపల్లి(బోధన్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేసినట్లు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అభిమన్యు, ప్రధానకార్యదర్శి శంకర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని విద్యార్థులకు రూ.10లక్షల విలువ చేసే బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా ప్రో త్సహిస్తున్న గ్రీన్‌సోల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ట్లు తెలిపారు. పీఆర్టీయూ రాష్ట్రనాయకులు పెంట జలంధర్, గోపాలకృష్ణతోపాటు టీచర్లు పాల్గొన్నారు.

18, 21 తేదీల్లో వేసెక్టమీ శిబిరం

ఆర్మూర్‌టౌన్: ఈనెల 18వ తేదీన ఆర్మూర్ ఏరియా ఆ స్పత్రిలో, 21 మోర్తా డ్ ఆస్పత్రిలో వేసెక్టమీ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యా . ధికారి డాక్టర్ సుదర్శన్ తెలిపారు. ఆర్మూ ర్ ఏరియా ఆస్పత్రిలో వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుట్టు, కోత లేకుండా మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ను సులభంగా నిర్వహించడం జరుగుతుందని, దీన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వేసెక్టమీతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఆపరేషన్ కోసం వచ్చే వారు ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ వెంట తీసుకురావాలన్నారు. సమావేశంలో వైద్యాధికారి అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



వేల్పూర్: పీఆర్టీయూ మండల నూతన అధ్యక్షుడిగా అంకం నరేశ్, ప్రధాన కార్యదర్శిగా దేవానందంను గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా నాయకుడు పెంట జలంధర్, తుమ్మల లక్ష్మణ్, రచ్చ మురళి, ఇట్టం గోపాల్, ప్రవీణ్‌రెడ్డి, రమణారెడ్డి, గంట అశోక్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హక్కులపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాధవి మాట్లాడుతూ.. బాలికలకు 18 ఏళ్లు దాటే వరకు వివాహం చేయకూడదన్నారు. సేఫ్, అన్‌సేఫ్ అచ్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమారి, ఐసీపీఎస్ సాయిలు, ఏఎస్సై చిన్నగంగారాం, హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాసముందర్‌లో ఉపాధిహామీ పథకం పనులపై సర్పంచ్ ఇంద్రాల రూప అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. బడ్జెట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సర్పంచ్ సూచించారు. సీసీటీ, డబ్ల్యూపీ, కుంటలు, పంట కాలువలు, ఇంకుడు గుంతలు, భూమి చదును పనులు, చెక్ డ్యాముల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం తదితర పనులపై గ్రామసభలో చర్చించారు. హరితహారం మొక్కల కోసం నర్సరీ ఏర్పాటు చేయడానికి స్థలం చదును చేయాలన్నారు. కార్యదర్శి నవీన్‌గౌడ్, టీఏ మంజురాణి, ఎఫ్‌ఏ గోపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్ సెట్‌లో ప్రతిభ



రుద్రూర్: మండల కేంద్రానికి చెందిన మహాజన్ విశ్వనాథ్ టీఎస్‌సెట్–2023 విద్యావిభాగంలో ఉత్తమ ప్రతిభకనబర్చి అసిస్టెంట్ ప్రొఫెసర్ టెస్టుకు అర్హత సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్, నవంబర్–2023లో నిర్వహించిన స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అసిస్టెంట్ ప్రొఫె సర్ విద్యా విభాగంలో రుద్రూర్‌కు చెందిన డాక్టర్ విశ్వనాథ్ మహాజన్ జనరల్ (ఓపెన్) కేటగిరిలో అర్హత సాధించారు. విశ్వనాథ్‌ను స్థానికులు అభినందించారు.

పూలదండలు వద్దు.. నోట్‌పుస్తకాలు తీసుకురండి

- సేవా మార్గంలో వెళ్దాం
- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి


నోట్‌పుస్తకాలు అందజేస్తున్న అభిమానులు

ఆర్మూర్: వ్యాపార సామ్రాజ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆరు నెలల్లోనే అనూహ్యంగా ఆర్మూర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన బీజేపీ నాయకుడు పైడి రాకేశ్‌రెడ్డి తన మార్క్ పాలనను ప్రారంభించారు. అందులో భాగంగా మొట్టమొదటిసారిగా తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో అభినందించడానికి, సన్మానించడానికి వస్తున్న పార్టీ శ్రేణులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు పూల దండలు, శాలువాలు తీసుకొని రావొద్దంటూ సున్నితంగా తిరస్కరిస్తున్నారు. వాటి స్థానంలో నోట్‌పుస్తకాలు, పెన్నులు, మొక్కలు తీసుకొస్తే పేద విద్యార్థులకు అందజేద్దామని సూచిస్తున్నారు. సేవాభావంతో రాజకీయాల్లోకి వచ్చానని, దాన్నే కొనసాగిద్దామంటున్నారు.

సేవ కోసమే రాజకీయాల్లోకి..



వ్యాపారాల్లో కష్టపడి స్థిరపడ్డాను. నా భార్య రేవతి రెడ్డి, కూతురు డాక్టర్ సుచరిత రెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాల్లోకి రాకముందునుంచే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. ఒక్క రూపాయికే కార్పొరేట్ వైద్యంతో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఆర్మూర్ నియోజకవర్గంలో కూడా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తాను. అందుకే నన్ను అభినందించే వారు పూలదండలు కాకుండా నోట్ పుస్తకాలు తీసుకురావాలి.
– పైడి రాకేశ్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే

రెగ్యులర్ చేయాలని మంత్రికి వినతి


మంత్రి సీతక్కతో పంచాయతీ కార్మికులు

మాక్లూర్: ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసినట్లు తెలంగాణ కారోబార్ల సంఘం అధ్యక్షుడు నారాయణ నాయుడు గురువారం తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పనిచేసే కారోబార్లు, పంప్ ఆపరేటర్లు, సిబ్బంది కలిసి హైదరాబాద్‌లో మంత్రిని కలిసి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలతో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న తమకు కనీస గుర్తింపు లేదని మంత్రికి తెలుపగా, ఆమె సానుకూలంగా స్పందించారని, త్వరలోనే తమను రెగ్యులర్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. మంత్రిని కలిసిన వారిలో యాదగిరి, శ్రీకాంత్, రఘు, రామన్న, వెంకన్న, శ్రీధర్, సదానందం తదితరులు ఉన్నారు.

నానో యూరియాతో అద్భుత ఫలితాలు



నాగాపూర్‌లో జొన్న పంటను పరిశీలిస్తున్న రైతులు

కమ్మర్‌పల్లి: నానో యూరియాతో అద్భుత ఫలితాలు సాధించొచ్చని కమ్మర్‌పల్లి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రేగుంట దేవేందర్ అన్నారు. నాగాపూర్‌లో ఇఫ్‌కో యూరియా కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఇఫ్‌కో కంపెనీ ప్రతినిధులు మూడు వారాల క్రితం గ్రామంలోని వ్యవసాయక్షేత్రంలో నానో యూరియా, నానో డీఏపీ జొన్న పంటపై పిచికారీ చేశారు. మూడువారాల తర్వాత పంట ఫలితాన్ని రైతులకు చూపించారు. పొడి యూరియా, డీఏపీకి, ద్రావణం యూరియా, డీఏపీకి ఉన్న తేడాను కంపెనీ ప్రతినిధులు వివరించారు. నానో యూరియా పిచికారీ చేయడం వల్ల పంట ఏపుగా పెరిగిందని, చీడపీడలు ఆశించలేవని తెలిపారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి


సమావేశంలో మాట్లాడుతున్న పల్లపు వెంకటేశ్

నవీపేట : నాణ్యమైన విత్తనాలతోపాటు ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేశ్ కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అందాల్సిన రైతుబంధు పెట్టుబడి సాయాన్ని వెంటనే జమ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందని, కానీ రైతులపై పెట్టిన కేసులను ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు దేవేందర్‌సింగ్, కిషన్, గోవింద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు



బాల్కొండ: రైతులకు సరిపడా ఎరువులను సహకార సంఘాల్లో అందుబాటులో ఉంచాలని బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘంలో గురువారం ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరత ఉండొద్దన్నారు. బాల్కొండ మండల పరిధిలో సహకార సంఘం ద్వారా 40 టన్నులు, ప్రైవేట్ కంపెనీల్లో 30 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందొద్దని అన్నారు. ఆయన వెంట సహకార సంఘం సీఈవో మొహీద్ పాషా, సిబ్బంది తదితరులున్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – లాంగ్‌లైవ్ (తెలుగు)-10.25
శాంతల (తెలుగు)- 1.15
జోరుగా హుషారుగా (తెలుగు)- 3.40
కలశ (తెలుగు)- 9.50

స్క్రీన్-2 – హాయ్ నాన్న (తెలుగు)- 12.00, 03.15, 6.30, 09.45

స్క్రీన్-3 – తికమక తాండ (తెలుగు)- 12.15, హాయ్ నాన్న - 2.45
ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్ -06.00
పిండం (తెలుగు) - 09.20

స్క్రీన్-4 – యానిమల్(తెలుగు)- 10.00, 2.00 6.00, 9.00